ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బ్యాంకింగ్ సంస్కరణల భవిష్యత్ దిశను పరిశీలించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

2. పీఎం గతి శక్తిలో భాగంగా సుమారు 18 లక్షల 66 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసే 396 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆమోదం కోసం పంపామని వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు.

3. బీహార్‌లోని, లఖిసరాయ్ జిల్లా ప్రసిద్ధ అశోక్ ధామ్ ఆలయంలో ఈ ఉదయం జరిగిన తొక్కిసలాటలో ఏడుగురు మహిళలు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

4. గాలే అంతర్జాతీయ స్టేడియంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు తొలి ఇన్నింగ్స్ లో 462 పరుగులకు ఆలౌటైంది.

**SITHARAMAN-BANKING EARLY**

ప్రభుత్వ రంగ బ్యాంకుల కోసం త్వరలోనే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగే ప్రభుత్వ రంగ బ్యాంకుల సదస్సును ప్రారంభిస్తూ మాట్లాడుతూ... బ్యాంకింగ్ సంస్కరణల భవిష్యత్తు దిశను, సంబంధిత అంశాలు, సిఫార్సులను పరిశీలించి ఈ కమిటీ నిర్ణయిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బ్యాంకర్లు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఈ

సదస్సులో ప్రభుత్వ రంగ బ్యాంకులు , ప్రభుత్వ ఆర్థిక సంస్థల అధిపతులు పాల్గొని బ్యాంకింగ్, ఆర్థిక రంగాలలోని కీలక ప్రాధాన్యతలు, అభివృద్ధి అవకాశాలపై చర్చిస్తున్నారు.

బైట్ ... నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి

**NSD**

**PM GATISHAKTI**

పీఎం గతి శక్తిలో భాగంగా ఇప్పటి వరకు సుమారు 18 లక్షల 66 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసే 396 మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ను ఆమోదం కోసం సిఫారసు చేశాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. వీటిలో 256 ప్రాజెక్టులు మంజూరు కాగా , ప్రస్తుతం 198 ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో అమలులో ఉన్నాయని ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో చెప్పారు . PM గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ అనేది వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు , విభాగాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి సమగ్ర ప్రణాళికగా అలాగే మౌలిక వసతుల ప్రాజెక్టుల సమన్వయ అమలును నిర్ధారించడంతో పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యవేక్షించడానికి, జియోస్పేషియల్ డేటా, శాటిలైట్ ఇమేజరీ API ఇంటిగ్రేషన్‌ని ఉపయోగించి డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో వివిధ మంత్రిత్వ శాఖలను , రాష్ట్రాలను సులభతరం చేయడం గతిశక్తి లక్ష్యమని ఆ శాఖ తెలిపింది.

**NSD**

**CHIEF-ELECTION-COMMISSIONER**

ప్రదాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈరోజు పట్నాలో 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ - ELC 2.0'ను ప్రారంభి స్తారు. పౌరుల కు ఎన్నికల అవగాహన , డిజిటల్ భాగస్వామ్యం , ప్రజాస్వామ్యంలో ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా ఈ ELC 2.0ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. యువతకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఎన్నికల సంఘం 2018లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ప్రారంభించింది. ELC 2.0 కింద రానున్న ఆరు

నెలల్లో దేశవ్యాప్తంగా 15 లక్షల పాఠశాలలు , 70 వేల కళాశాలలు , 1,420 విశ్వవిద్యాలయాలలో ELCలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**NSD**

**LADAKH-CENSUS**

లడఖ్, జమ్మూ కాశ్మీర్‌లోని మంచు కురిసే ప్రాంతాలలో 'సెన్సస్ 2027' స్వీయ-గణన ఈరోజు ప్రారంభమై ఈనెల 31 వరకు కొనసాగు తుంది. సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరగనున్న ఇంటింటి జనాభా సేకరణకు ముందే పౌరులు తమ వివరాలను డిజిటల్‌గా నమోదు చేసుకునే వెసులుబాటును ఇది కల్పిస్తుందని జమ్మూ కాశ్మీర్ , లడఖ్ జనాభా గణన సంచాలకులు అమిత్ శర్మ తెలిపారు.

**NSD**

**AI HOSPITAL OPENS**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్, సనత్‌నగర్‌లో డాక్టర్ మర్రి చెన్నా రెడ్డి తెలంగాణ ఇన్సిటిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. సామాన్యులకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించేందుకు 22.6 ఎకరాల్లో నిర్మించిన ఈ ఆసుపత్రి, ప్రభుత్వ రంగంలో ఒకే దశలో కట్టిన అతిపెద్ద సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి. ఇందులో 300 ఐసీయూ పడకలతో సహా మొత్తం 1,082 బెడ్లు, 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. రక్త నమూనాలు, నివేదికలను నిమిషాల వ్యవధిలోనే ల్యాబ్‌లకు సరఫరా చేసే ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి ప్రభుత్వ ఆసుపత్రి ఇది.

**NSD**

**ASHOK-DHAM-STAMPEDE**

బీహార్‌లోని, లఖిసరాయ్ జిల్లా ప్రసిద్ధ అశోక్ ధామ్ ఆలయంలో ఈ ఉదయం జరిగిన తొక్కిసలాటలో ఏడుగురు మహిళలు మరణించగా, పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు శ్రావణ మాసం మూడవ సోమవారం కావడంతో ఒకేసారి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ మార్గంలోకి ప్రవేశించా రు. అక్కడ కూలిన ఒక విద్యుత్ స్తంభం నుంచి కరెంట్

ప్రవహిస్తోందనే పుకారు వ్యాపించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో బారికేడ్లు విరిగిపడి ఒకరిపై ఒకరు పడిఈ విషాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను వెంటనే లఖిసరాయ్ సదర్ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.
ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి స్థానిక పరిపాలనా యంత్రాంగం సేవలు అందిస్తోందని మోదీ తెలిపారు.

**NSD**

**బిర్లా - మదన్ లాల్ ధింగ్రా**

ఈరోజు అమరవీరుడు మదన్ లాల్ ధింగ్రా వర్ధంతి సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నివాళులర్పించారు. మదన్ లాల్ ధింగ్రా జీవితం అసమాన ధైర్యం, అకుంఠిత దేశభక్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూపమని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో బిర్లా పేర్కొన్నారు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ, దేశ స్వాతంత్ర్యం కోసం మదన్ లాల్ ధింగ్రా విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. లండన్‌లో నివసిస్తున్న కాలంలో కూడా భారత దాస్యానికి వ్యతిరేకంగా గళమెత్తారని స్పీకర్ గుర్తు చేశారు. వారు చేసిన త్యాగం ఆనాటి యువతలో స్వాతంత్ర్య కాంక్షను , ఆత్మగౌరవాన్ని, దేశభక్తిని మరింత రగిల్చిందని , అది ఇప్పటికి నేటి యువతకు దేశభక్తి స్ఫూర్తిని అందిస్తూనే ఉన్నాయని ఓం బిర్లా పేర్కొన్నారు.

**NSD**

**RAJNATH---NAG-PANCHAMI**

ఈరోజు నాగ పంచమి సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సాంస్కృతి సాంప్రదాయంలో ప్రకృతి పట్ల భక్తి, సమస్త జీవుల పట్ల దయ,

అలాగే సహజీవన భావనలు ఎల్లప్పుడూ అంతర్భాగంగా ఉన్నాయని రాజ్‌నాథ్ సింగ్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు.

**NSD**

**TEST CRICKET - IND VS SL**

గాలే అంతర్జాతీయ స్టేడియంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. మ్యాచ్ మూడో రోజు ఆటలో భారత జట్టు తొలి ఇన్నింగ్స్ లో 462 పరుగులకు ఆలౌటైంది. దేవదత్ పడిక్కల్ 167 పరుగులతో రాణించగా, కేఎల్ రాహుల్ 82 పరుగులు, ధ్రువ్ జురెల్ 51 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక జట్టు భోజన విరామ సమయానికి 5 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. శ్రీలంక ఇంకా 363 పరుగుల వెనుకంజలో ఉంది.

**NSD**

**BENGAL HEAVY RAIN**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా దక్షిణ బెంగాల్‌లోని బంకురా , ఝుర్‌గ్రామ్, పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాల్లో  అతి  భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

**NSD**

**NTA - UGC NET RETEST**

యూజీసీ-నెట్ జూన్ 2026 పరీక్షలో దొర్లిన పొరపాట్లపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మూడు సబ్జెక్టులకు తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

**NSD**

**జార్ఖండ్ విద్యార్థుల నిరసన**

జార్ఖండ్ లో ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపిస్తున్న

విద్యార్థులు నిరసనలు ఉధృతం చేశారు.   రాంచీలో నిర్వహించిన ఆందోళనలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ,  కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ   ,  ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ల దిష్టిబొమ్మలను విద్యార్థులు దహనం చేశారు.

**NSD**

**హాకీ - ప్రపంచ కప్**

FIH  హాకీ ప్రపంచ కప్‌లో భాగంగా ఈ సాయంత్రం జరిగే పూల్-డి రెండో మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు ,  ఇంగ్లాండ్ జట్టుతో తలపడ  తుంది.  నెదర్లాండ్స్ లోని ఆమ్‌స్టెల్‌వీన్‌లో ని వాగెనర్ హాకీ స్టేడియంలో ఈ   మ్యాచ్  జరగుతుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

**GAURAV DP-I 17-08-2026**

**SITHARAMAN-BANKING EARLY**

Government will soon constitute a high-level committee for Public Sector Banks. Union Finance Minister Nirmala Sitharaman said this after inaugurating the two-day Public Sector Bank Conclave in New Delhi today. The Finance Minister added that the committee will decide future course of banking reforms by taking up issues and recommendations. She further noted that bankers will set the tone of Viksit Bharat.

**[S/B-NIRMALA SITHARAMAN]**

The conclave brings together the leadership of Public Sector Banks and Public Financial Institutions to deliberate on key priorities, emerging opportunities, and the evolving landscape of the banking and financial sector.

**DIPENDRA/PH/PRIYA/1154 HRS**

**SJ MP-I 17.08.2026**

**REV. PM GATI SHAKTI - PROJECTS**

A total three hundred ninety six infrastructure projects of different ministries with an estimated cost of about 18.66 lakh crore rupees have been recommended for approval under the PM Gati Shakti initiative till date. The Ministry of Commerce and Industry said that among these projects, two hundred fifty six projects have been sanctioned and out of which, one hundred ninety eight projects are under implementation. It added these projects have been evaluated through the Network Planning Group (NPG) mechanism. This information was given by Minister of State for Ministry of Commerce and Industry, Jitin Prasada in a written reply in the Lok Sabha during the recent concluded Monsoon session of Parliament.

PM GatiShakti National Master Plan (PMGS NMP) is a Whole of Government approach to bring together various Central Ministries and Departments and States and UTs to ensure integrated planning and coordinated execution of infrastructure projects. The Ministry said that PMGS NMP aims to facilitate Ministries and States in data driven decision making by utilizing geospatial data, satellite imagery and API integration to monitor, plan, and optimize infrastructure development. It added that PMGS NMP is facilitating Ministries and States in planning of their respective infrastructure projects, to provide seamless and efficient connectivity for the movement of people, goods, and services across various modes of transport.

The Ministry also informed that so far fifty eight Central Ministries and Departments and all 36 States and UTs have been onboarded on the PMGS NMP. It covers all infrastructure sectors like road, rail, ports & waterways, power, petroleum and natural gas, civil aviation, telecommunications, industrial corridors, and others.

**<><>SAMARTH/ 0727 HRS**

**SJ::SUMIT MP-I 17.08.2026**
**CHIEF ELECTION COMMISSIONER**

Chief Election Commissioner Gyanesh Kumar will today launch the Electoral Literacy Club, ELC 2.0, in Patna. This initiative is being seen as an important step towards giving a fresh impetus to electoral literacy, digital engagement and meaningful participation of citizens in democracy. A report…

**[V/C - SAVITA PAREEK]**

Keeping in view the growing digital connect of the youth, ELC 2.0 is being launched. The Election Commission had started the Electoral Literacy Clubs in the year 2018 with the aim of familiarizing young citizens with the electoral process. Under ELC 2.0, the target has been set to form ELCs in 15 lakh schools, 70 thousand colleges and 1,420 universities across the country over the next six months. All these ELCs will also be linked to the Election Commission of India's network - ECI Net.

In another programme, Chief Election Commissioner Gyanesh Kumar will interact with around 500 Booth Level Officers at Nalanda University in Rajgir. Savita Pareek, Akashvani News, Patna.

**SAVITA PAREEK,PATNA,MAIL/0800**

**GAURAV::SUMIT DP-I 17.08.2026**

**ASHOK DHAM STAMPEDE**

In Bihar's Lakhisarai district, seven women devotees have died in a stampede at the Ashok Dham temple today during the third Monday of the holy month of Sawan. A large crowd of devotees had gathered for the ritual Jalabhishek of the deity when the incident occurred. More than ten devotees have been seriously injured. The critically injured have been referred to Patna Medical College Hospital, while others are being treated at the district Sadar Hospital. Our correspondent reports that the stampede took place this morning on the path leading from Ashok Dham station to the temple. Preliminary information suggests the chaos was triggered by a rumour that an electric current was flowing through a fallen electricity pole. Chief Minister Samrat Choudhary has expressed grief over the incident and directed the administration to ensure prompt and proper medical care for the injured.

**GAURAV DP-I 17-08-2026**

**PM-BIHAR STAMPEDE**

Prime Minister Narendra Modi has expressed grief over the loss of lives due to a stampede in Lakhisarai, Bihar. Mr Modi has prayed for the speedy recovery of the injured. The Prime Minister assured that the local administration is assisting those affected.

**PRIYA/1125 HRS**

**DR. SAVITA PARIKH, PATNA,MAIL/0931 HRS**

**GAURAV::SUMIT DP-I 17.08.2026**

**WB-FIRE**

At least five people have died and several others have fallen ill after a fire broke out at a hotel near Tarapith police station in Birbhum district in West Bengal in the early hours of this morning. According to reports, the fire first broke out at the hotel's reception and quickly spread through the four-storey building. Most of the guests were asleep when the fire broke out. The hotel was reportedly packed with pilgrims who had arrived in Tarapith, regarded as one of the most prominent and historically significant religious centre in the state, to mark the last Monday of the month of Shravan. The hotel owner has claimed that the fire was caused by a short circuit. Firefighters and police reached the spot and launched rescue operations.

**SANDIPON DASGUPTA WITH INPUTS FROM PTC, BIRBHUM,KOLKATA,MAIL/0928 HRS**

**SJ::SUMIT MP-I 17.08.2026**

**BENGAL HEAVY RAIN**

The well-marked low-pressure area over the northwest Bay of Bengal and adjoining areas of West Bengal and north Odisha is likely to intensify into a depression by today. Under its influence, widespread heavy to very heavy rainfall is expected in south Bengal till tomorrow. The Alipore Meteorological Office has issued a red alert for extremely heavy rainfall in Bankura, Jhargram and West Midnapore districts today. An orange alert for heavy to very heavy rainfall has been issued for South 24 Parganas, Purulia, Howrah, Hooghly, and East and West Burdwan districts. Fishermen have been advised not to venture into the sea until tomorrow. Meanwhile,

rainfall is also expected to increase in north Bengal from today. Heavy rain is likely in Kalimpong and Jalpaiguri districts.

**SANDIPON DASGUPTA AND KASHFIN NAHAR,KOLKATA,MAIL/0753**

**GAURAV DP-II 17.08.2026**

**TEST CRICKET - IND VS SL**

In Men’s Cricket, hosts Sri Lanka were ______ for _____ in their first innings against India on Day 3 of the opening Test of the series at the Galle International Stadium, when reports last came in. Earlier today, India were bowled out for 462 in their first innings. Their total was anchored by Devdutt Padikkal's outstanding knock of 167 run. KL Rahul contributed 82 runs, while Dhruv Jurel scored 51. Resuming their innings on Day 3 at 460 for nine, India added just two runs before losing their final wicket, with Asitha Fernando dismissing Prasidh Krishna. For Sri Lanka, Prabath Jayasuriya claimed four wickets, Keshara Nuwantha took three, and Asitha Fernando picked up two wickets. The second and final Test of the series will begin on 23rd August in Colombo.<><>

**RUPESH/PTI/1031 HRS**